ong-5_ong-5.qxd 2/19/2026 11:23 PM Page 1



## పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు ఘన స్వాగతం...

- మార్కాపురంలో బుధవారం రాత్రి బస..

**మార్కాపురం, ప్రభాతవార్త**



మార్కాపురం ,ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు మార్కాపురం పట్టణంలో బుధవారం రాత్రి ఘన స్వాగతం పలికారు. కర్నూలు వెళుతున్న షర్మిలకు మార్గమధ్యమైన మార్కాపురంలో కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మార్కాపురం పట్టణంలో బుధవారం రాత్రి బస చేసి గురువారం ఉదయం వెళ్లిపోయారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, న్యాయవాది జావేద్ అన్వర్ నేతృత్వంలో కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న పలు అంశాలను ఆమెకు కూలంకషంగా వివరించారు.. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో ప్రజా సమస్యలు ఎక్కువగా ఉన్నాయని,వాటి పరిష్కరానికి ప్రజా గొంతుకై ప్రభుత్వానికి విన్నవించడానికి సహకరించాలని కోరారు. షర్మిలమ్మ చేపట్టిన యాత్ర జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ,రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయపథం వైపు నడిపించాలని ఆకాంక్షించారు.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా టివి నాగలక్ష్మీ

**మార్కాపురం, ప్రభాతవార్త**




మార్కాపురం జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారిగా టివి నాగలక్ష్మి గురువారం సాయంత్రం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వాహనదారులందరూ తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.టూ వీలర్స్ పై ప్రయాణించేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే పరిధికి మించి వేగం వెళ్లకూడదని అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే ఫెనాల్టీ తో పాటు లైసెన్ కూడా రద్దు చేస్తామని కూడా ఆమె హెచ్చరించారు. జిల్లా రవాణా శాఖ అధికారి బాధ్యతలు చేపట్టిన నాగలక్ష్మికి కార్యాలయం సిబ్బంది బొకే అందజేసి అభినందనలు తెలిపారు.

## ఉత్తీర్ణతా శాతం పెంచాలి: డిఇఓ డి. శ్రీనివాసరావు

**జె. పంగులూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**



పదవ తరగతిలో విద్యార్థిని, విద్యార్థులు నూటికి నూరు శాతం విజయం సాధించాలంటే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల సమిష్టి కృషితో పాటు లక్ష్యం సిద్ధితోనే సాధ్యమవుతుందని బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి డి శ్రీనివాస్ రావు అన్నారు. మండలంలోని కొండమంజులూరు శ్రీ రావుల జానకి రామయ్య జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమ్మడిశెట్టి అనిత ఆధ్వర్యంలో డిఇఒ డి. శ్రీనివాస్ 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులతో పరీక్షా అంశాలపై సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం పదోవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఉత్తీర్ణత లో నూటికి నూరు శాతం సాధించాలన్న పట్టుదలతో సుదవాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల రోజుల కార్యాచరణ ప్రణాళిక ను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి స్కై లెవెల్ లో ఉండాలని సూచించారు. అనంతరం చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజాతో కలసి సందర్శించారు. పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ మీ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు పదో తరగతిలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారులు కె. నాగభూషణం, గోగుల. వీరాంజనేయులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంజిరెడ్డికి నివాళులర్పించిన చింతలపూడి అశోక్ కుమార్

**జె.పంగులూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



మండలంలోని రేణింగవరం గ్రామంలో వైయస్ఆర్ సీపీ నాయకులు యాతం శ్రీనివాసరెడ్డి తండ్రి యాతం పెద్ద అంజిరెడ్డి దశ దిశ కర్మలకు అద్దంకి నియోజకవర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ గురువారం హాజరైనవారి యాతం అంజిరెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్య క్రమంలో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు లయన్స్ క్లబ్ ద్వారా పౌష్టికాహారం

**చీమకుర్తి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**




చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వచ్చే నెలలో పబ్లిక్ పరీక్షలు జరగనున్న సందర్భంగా సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఈ విద్యార్థులకు రిఫ్రెష్ మెంట్ కోసం పౌష్టికాహారాన్ని అందించే కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వారు ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్ గారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు అయ్యేవరకు నెలరోజుల పాటు ప్రతిరోజు సాయంత్రం విద్యార్థులకు రిఫ్రెష్ మెంట్ కోసం పౌష్టికాహారాన్ని అందజేస్తామని అన్నారు. లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ చలువాది బదరీ నారాయణ గారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. హై స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ చలువాది రమేష్ మాట్లాడుతూ దాతలు, పూర్వ విద్యార్థులు మన స్కూలుకి అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మంచి ఫలితాలు రాబట్టి ఈ పాఠశాలకు గొప్ప గుర్తింపు తేవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చలువాది పార్థసారధి ట్రెజరర్ ఎస్ అంజిరెడ్డి జోన్ చైర్మన్ ముత్యాల ప్రసాద్, హైస్కూల్ హెడ్ మాస్టర్ షణ్ముఖ కుమార్ మరియు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## పునర్విక కోసం విరాళాలు

**చీమకుర్తి, ప్రభాతవార్త**




పునర్విక అనే పాప ట్రేట్మెంట్ కు చీమకుర్తి లోని సోషల్ మీడియా ఇన్ఫ్యూయన్సలర్ లు విరాళాలు వసూలు చేశారు. చీమకుర్తిలో గురువారం బ్యానర్ తో ప్రజల వద్దకు వెళ్లారు. కర్నూల్ కి చెందిన పునర్వికా అనే 8 నెలల చిన్నారికి చాలా అరుదైనా ఎం ఎస్ ఏ అనే వ్యాధితో బాధపడుతూ ప్రాణాలతో ణాలతో పోరాడుతుంది. ఆ పాప బ్రతకాలి అంటే 16 కోట్ల విలువైన వైద్యం చెయ్యాలి. అందుకుగాను గత కొంతకాలంగా రాష్ట్రంలోని చాలా చోట్ల సోషల్ మీడియా ఇంఫ్లిలెన్సర్లు ఫండ్ వసూలు చేస్తున్నారు. అందులోభాగంగా చీమకుర్తి లో కూడా మన చీమకుర్తి, ఆంధ్ర అత్త, డి ఆర్ వ్లాగ్స్ అనే ఇంస్టాగ్రామ్ ఛాలెన్స్ ఆధ్వర్యంలో ఫండ్ సేకరించడం జరిగింది. చీమకుర్తి లోని అన్నీ విధ్యాసంస్థలు, షాప్స్ ధ్వారా సేకరించన మొత్తాన్ని వారి కుటుంబానికి చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమం లో జి. అనిల్, ఎం. వినయ్, ఎం. సుమ, జి.దేవరాజు, జగదీష్, బ్రమ్మయ్య, మని పాల్గొనడం జరిగింది.

## వీరేపల్లిలో పర్యటించిన డీఎల్పిఓ

**ఉలవపాడు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

మండలంలోని వీరేపల్లి గ్రామంలో కందుకూరు డిఎల్పిఒ కృష్ణమోహన్ పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న ఐవిఆర్ఎస్ డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ మరియు ఇంటి పన్నుల వసూళ్లపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ పంచాయతీ కార్యదర్శి సుమలత గ్రామపంచాయతీ సిబ్బంది మరియు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియాని కలిసిన ఎంపి మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**



విజయవాడలోని డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియాని వారి కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలోని విజయవాడ డివిజన్ పరిధిలోని పలు స్టేషన్ల అభివృద్ధి, అండర్ పాస్‌లు, ఆర్‌యుబీ, ఆర్ఓబీల గురించి, పలు సమస్యలు, అంశాలపై వారితో చర్చించారు.

# ఏ క్షణమైనా ఏపీలో స్థానిక ఎన్నికల షెడ్యూల్..?

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలపై రకరకాల చర్చ నడుస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా ఎన్నికలు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. మార్చి 7వరకు అవి కొనసాగనున్నాయి. అదే నెల 9న కొత్త ఓటరు జాబితాను ప్రదర్శించనున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఈ క్షణంలోనైనా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. అయితే జనగణన, కుల గణన తరువాత ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే ఆ రెండు పూర్తి కావడానికి ఏడాదిన్నర సమయం పడుతుంది. ఈ లెక్కన 2028లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అందుకే ఎటువంటి పరిస్థితి ఉండదని, జూన్ నెలలోపు స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

**ముందుగా పంచాయతీః**

ముందుగా పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పూర్తి చేయాలని, తరువాత మండల జిల్లా పరిషత్ ఎన్నికలు.. చివరిగా మున్సిపల్, నగరపాలక సంస్థ ఎన్నికలు జరపాలన్నది ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. సంక్షేమ పథకాలతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తోంది. ప్రభుత్వం పట్ల ప్రజల్లో సానుకూలత ఉంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పుంజుకోలేదు. అందుకే ఎంత మాత్రం జాప్యం చేయకుండా వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం గటిన ప్రయత్నంలో ఉంది. అందుకే



బడ్జెట్ సమావేశాల తర్వాత నేరుగా పంచాయతీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ వెల్లడించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం.

**అధికార పార్టీకి అనుకూలంః**

ఏపీలో అధికార పార్టీగా కూటమి ఉంది. మూడు పార్టీల కలయికతో బలంగా కనిపిస్తోంది. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. కానీ అక్కడ గులాబీ పార్టీ సైతం క్షేత్రస్థాయిలో బలంగా ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం బలపడేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఇటువంటి సమయంలో అక్కడ పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు దక్కించుకుంది. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో కూడా చక్కటి పనితీరును కనపరిచింది. అధికార పార్టీగా తన ముద్ర వేసుకుంది. అక్కడ అధికార పార్టీకి అనుకూల ఫలితాలు రావడంతో.. ఇక్కడ కూటమి ప్రభుత్వం సైతం స్థానిక సంస్థల ఎన్నికలకు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థలను చేఇక్కించుకోవడం ద్వారా.. మూడేళ్లలో అభివృద్ధి చేసి చూపించి 2029 ఎన్నికలకు వెళ్లాలన్నది కూటమి ప్రభుత్వ ఆలోచన.

**వైసీపీలో తర్జనభర్జనః**

అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో తర్జనభర్జన పడుతోంది. ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అని ఆలోచనతో ఉంది. ఎందుకంటే అధికార పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల అనుకూలంగా ఉంటాయి. ఆపై కూటమి దూకుడు మీద ఉంది. అందుకే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఎందుకంటే స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా ఉంటాయో చేసి చూపించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అటువంటి పరిస్థితి తమకు వస్తే ఎలా ఉంటుందో వారికి తెలుసు. ఆపై నాయకులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల ఖర్చు పెట్టేందుకు వెనుకడుగు వేస్తున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తే క్యాడర్ నిర్లక్ష్యానికి గురవుతుందని, చెదిరి పోతుందన్న ఆందోళన ఉంది. నాయకత్వంలో అందుకే స్థానిక సంస్థల ఎన్నికలను న్యాయస్థానాల్లో సవాల్ చేస్తారన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. అయితే వైసీపీ హయాంలో ఇదే మాదిరిగా స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయాలని చూశారు. కానీ వీలుపడలేదు. ఇప్పుడు కూడా ఆ పరిస్థితి ఉంటుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ వచ్చిన తరువాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

- అత్యంత పగడ్బందీగా భద్రతా ఏర్పాట్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**

ఈనెల 25వ తేదీన దోర్నాల మండలంలోని సొరంగాల నుంచి సాగర్ జలాశయానికి నీటిని తరలించే ఫీడర్ కెనాల్ శంకుస్థాపన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో గంటావానిపల్లి, కొత్తూరు గ్రామాల్లో ముందస్తు భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబు మరియు జిల్లా అధికారులు పరిశీలించారు. ఈనెల 25వ తేదీన దోర్నాల మండలంలో జరగనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేసి, ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కొత్తూరులోని హెలిప్యాడ్ ప్రదేశం, సభ వేదిక, పార్కింగ్ ప్రాంతాలను, సీఎం కాన్వాయ్ రూట్ మరియు చుట్టు



ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ వీఐపీల వాహనాల రాక,సభా వేదిక ఏర్పాటు ప్రదేశం, పార్కింగ్ ఏరియా, సీఎం ప్రవేశం, నిష్క్రమణ స్థలాలను, హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ఉన్న రూట్ ను, క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జాయింట్ కలెక్టర్ పి.నివాసులు, వెలిగొండ ప్రాజెక్టు ఎస్.సి అభుత్ ఆలీ, మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, వై.పాలెం ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నివాసరావు, పంచాయతీరాజ్ఇ.ఇ సుబ్బారెడ్డి, వెలుగొండ ప్రాజెక్టు, రెవెన్యూ, ఆర్ అండ్ బి, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరం...

- నేరాల నియంత్రణే, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్నారు. నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడం కోసం ప్రతీరోజు నైట్ పెట్రోలింగ్ విధులు కొనసాగుతున్నాయి. కింది స్థాయి సిబ్బంది నుండీ ఎస్సైలు, సి.ఐలు, డీఎస్పీల దాకా రాత్రి వేళ మరింత అప్రమత్తతో గస్తీ విధులు, పర్యవేక్షణ



కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించేలా చేస్తున్నారు. లాడ్జి రూమ్స్‌లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఇదిలా ఉంటే తెల్లవారు జామున వెహికిల్ డ్రైవర్లు తరచూ స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూస్తున్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎంపి మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర విద్యా శాఖామాత్యులు నారా లోకేష్ ఒంగోలు మరియు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు మరియు శాసనసభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి సహకరించాలి

**ఒంగోలు,ప్రభాతవార్త**




వచ్చే నెల మార్చి 14వ తేది జరగబోవు జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి న్యాయవాదుల సహకరించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. గురువారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో గల బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులతో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి పాల్గొని ప్రసంగించారు. గత జాతీయ లోక్ అదాలత్ నందు మొదటి ఐదు స్థానాలలో ప్రకాశం జిల్లాలను నిలిపిన న్యాయవాదులు అదేవిధంగా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారానికి సహకరించి ఈ జాతీయ లోక్ అదాలత్ కూడా విజయవంతం కావడానికి వారి యొక్క సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడిన కేసులలో, కోర్టులో కట్టిన ఫీజు తిరిగి ఇవ్వబడుతుందని ఈ విషయం మీద కక్షిధాలుకు న్యాయవాదులు అవగాహన కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు భాస్కరరావు అదనపు గవర్నమెంట్ న్యాయవాది బోడపాటి శివరామకృష్ణ ఇతర సీనియర్ న్యాయవాదులు శ్రీనివాస నాయుడు, రాజశేఖర్ రెడ్డి, దండే కృష్ణారావు మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంకు అవిశినేని రాజీనామా

**చీమకుర్తి ప్రభాతవార్త**

చీమకుర్తి తెలుగుదేశం పార్టీ నాయకుడు, బాపట్ల పార్లమెంటరీ పార్టీ మాజీ కార్యదర్శి అవిసినేని వెంగన్న పార్టీకి రాజీనామా చేశారు. 2013లో అప్పటి జిల్లా నాయకులు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, కరణం బలరామకృష్ణమూర్తిల నాయకత్వంలో తెలుగుదేశం లో చేరిన వెంగన్న టిడిపి కార్యదర్శిగా, బాపట్ల పార్లమెంటరీ కార్యదర్శిగా పదవులు నిర్వహించారు. 2014, 2019, 2024 అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం పనిచేశారు. కొన్ని కారణాల రీత్యా తెలుగుదేశం పార్టీకి ఆయన సతీమణి శివకుమారి తో కలిసి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. దార్శనికుడు, రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటివరకు సహకారం అందించిన టిడిపి కార్యకర్తలు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రతినిధులతో మంత్రి లోకేష్ ఆత్మీయసమావేశం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

యువనాయకుడు, మంత్రి నారా లోకేష్ ఆహ్వానం మేరకు గురు వారం రాత్రి వారి ఉండవల్లి నివాసంలో ఒంగోలు, బాపట్ల పార్లమెంట్ జిల్లా ప్రజాప్రతి నిధులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, మంత్రులు డోలా స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు దామచర్ల, బియన్ విజయకుమార్, ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఏలూరి సాంబశివరావు, యంయం కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, మంత్రి డోలా స్వామి, ఎమ్మెల్యే ఉగ్రలు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి మంగళగిరి చేనేత చీరను అందజేశారు.

అమరావతిలోని ఆసెంబ్లీ ఆవరణలో గురువారం ఆప్కో చేనేత స్టాల్‌ను శాసనసభ్యులు దామచర్ల, ఉగ్ర, ముత్తుముల ఇతర ఎమ్మెల్యే లతో కలిసి సందర్శించారు.











7_7.qxd 2/20/2026 12:17 AM Page 1



## జాతీయ స్థాయి పోటీలలో రన్నర్స్‌గా నిలిచిన సెంట్ ఆన్స్



**వేటపాలెం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు వాలీబాల్ జట్టు విట్ అమరావతి యూనివర్సిటీ వారి జాతీయ స్థాయి యూత్ ఫెస్టివల్‌లో వాలీబాల్ పోటీలలో రన్నర్స్‌గా గెలుపొందినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. విట్ ఏపీ యూనివర్సిటీ అమరావతిలో ఇటీవల జాతీయ స్థాయి యూత్ ఫెస్టివల్ విటోపియా 2026 సందర్భంగా జరిగిన వాలీబాల్ పోటీలలో పాల్గొన్న 46 జట్లతో పోటీపడి సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ జట్టు ఎస్ఆర్ఎం జట్టుతో జరిగిన ఫైనల్స్‌లో ఆడి రన్నర్స్‌గా నిలిచినగదు బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్ బాబు తెలిపారు. ఈ జట్టులో ఆర్.రమణ, జీవీఆర్ తేజారెడ్డి, కే.ఆంద్రూస్, జి.మైకేల్, కే.డాని, కే.సాయి కుమార్, ఎం.రేవంత్, వెంకట మణి కుమార్‌లు జట్టు పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు.పవర్ లిఫ్టింగ్ పోటీలలో టి.వివేక్ బంగారు పతకంను సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి రమణమూర్తి, డాక్టర్ సి.స్బ్బారావు,డైరక్టర్,వనమా దొరనాగ సాయినాథ్, డైరక్టర్ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. వాలీబాల్ జట్టు, తైక్వాండో జట్టుకు అభినందనలు తెలియజేశారు.

## చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రంలో బహిరంగ వేలం



**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
మండలంలోని చదలవాడ పశుఉత్పత్తి క్షేత్రం నందు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలం పాట నందు 5 ఒట్టి ఆవులు, 21 పెయ్య దూడలు, 33 కోడే దూడలను వేలం పాట వేయడం జరిగింది. ఈ వేలంపాటలో 70 మంది పాడి రైతులు పాల్గొన్నారు. ఈ వేలం పాట ద్వారా రూ.12,34000 ప్రభుత్వానికి ఆదాయం చేకూరడమైంది.ఈ వేలం పాటలో ఒంగోలు పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు, ఉప సంచాలకులు డాక్టర్ జయచంద్ర, చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రం ఉపసంచాలకులు డాక్టర్ బి.రవి, ఏపీఎల్‌డీఏ సహాయ సంచాలకులు ఎం.శ్రీనివాసరావు, సహాయ సంచాలకులు డాక్టర్ పి.శ్రీనివాసరావు, పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ టి.రామిరెడ్డి, డాక్టర్ జి.వి రామిరెడ్డి, డాక్టర్ కృపారావు, పశుఉత్పత్తి క్షేత్రం సిబ్బంది పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి



**మార్టూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
మండలంలోని అనంతవరం గ్రామంలో గురువారం రాత్రి మహారాష్ట్ర యోధుడు చత్రపతి శివాజీ మహారాజు 396వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమానికి జూపల్లి సౌజన్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు విజయమ్మ మాట్లాడుతూ శివాజీ యొక్క ధైర్య సాహసాలను పుణికి పుచ్చుకలు మహిళలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. మరో వక్త పర్చూరు నియోజకవర్గ ఎస్సీఆర్పీసొసైటీ రాము మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశంలో హిందూ ముస్లింల యొక్క ఐక్యతకు కృషి చేశారు అని చెప్పారు. ఈనెల 7న మాత రామాబాయ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన స్కిపింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. స్కిప్పింగ్‌లో సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి టి.సాత్విక, రెండవ బహుమతిని జే.శ్రావ్య, మూడో బహుమతి వెన్నెల సాధించారు. అదే విధంగా జూనియర్స్ విభాగంలో ఎం.సుచరిత, మొదటి బహుమతి, రెండో బహుమతిని ఎన్.అక్షిత, టి.వర్షిత, మూడవ బహుమతిని గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు టి.సుబ్బయ్య,ప్రేమమ్మ,తిరుపతి మేరీ,దేవమ్మ,విద్యార్థులు ఉన్నత పాఠశాల, ప్రాధమిక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యానపంటల సాగుతో రైతులకు లాభాలు

**- జిల్లా ఉద్యాన అధికారి గోపిచంద్**



**పుల్లలచెరువు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
ఉద్యాన పంటల సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యానశాఖ అధికారి వై.గోపిచంద్ సూచించారు. యర్రగొండపాలెం ఉద్యాన అధికారి ఆదిరెడ్డితో కలిసి గురువారం పుల్లలచెరువు మండలంలోని పలుగ్రామాల్లో మిరప,వంగ తోటలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన ప్రాంతానికి అనుకూలమైన అరటి,బొప్పాయి వివిధ కూరగాయాల పంటలతో పాటు నిమ్మ, సీతాఫలం, నేరేడు,చింత, సపోటా, రేగు వంటి తక్కువ నీటితో పండే పండ్ల తోటలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఉద్యానశాఖ ద్వారా అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఖేతీ సంస్థ, వెలుగు పథకం ద్వారా ఎస్సీ రైతులకు అందించిన షడ్ నెట్‌లను పరిశీలించి నిర్వహణపై సూచనలు చేశారు.వెదురు సాగుకు కొత్తగారాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు. తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగుకు కూడా ప్రోత్సాహకాలు ఉన్నాయని వెల్లడించారు.అరటి పంటలో నాణ్యత పెంపు కోసం గెలలకు తొడిగే కవర్లకు ఎకరాకు రూ.8వేల వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. మామిడి, జామ పంటలకు ఫ్రూట్ కవర్లు వినియోగిస్తే దిగుబడి మెరుగవుతుందని, వాటికి రాయితీలు ఉన్నాయని చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ పంట పనులను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ప్రాసెసింగ్ యూనిట్లు, పండ్ల ఉత్పత్తుల తయారీ, యూనిట్లకు 35శాతం వరకు సబ్సిడీపండ్ల నిల్వ కోసం కోల్డ్‌రూమ్‌లకు కూడా 35 శాతం రాయితీ అందిస్తున్నట్లు వెల్లడించారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఉద్యాన పంటల వైపు మళ్లీ ఆదాయం పెంచుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## 22న జరిగే సమావేశంలో పాల్గొననున్న ఎంపీ మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**
ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 22వ తేదీన విజయవాడలో నిర్వహించు సమావేశంలో చర్చించు అజెండా అంశాలు ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి అంశాల గురించి చర్చించుటకు ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని మంత్రులతో, పార్లమెంట్ సభ్యులతో, శాసనసభ్యులతో, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జీలతో కలెక్టర్, జిల్లా అధికారులతో ఈనెల 20వ తేదీన సాయంత్రం 4గంటలకు తాడేపల్లిలోని పార్కు విల్లా నెంబరు 9లో ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిర్వహించు సమావేశంలో పాల్గొంటారని ఎంపీ కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి తెలియజేశారు.

# నేడు దర్శిలో మెగా జాబ్ మేళా

**దర్శి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ), శ్రీ పొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 20న దర్శిలోని శ్రీపొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించబడును. ఈ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయి. ఇంటర్ నుండి డిగ్రీ వరకు అర్హత ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోగలరు. ఈ జాబ్ మేళాలో హెటిరో ల్యాబ్స్, యాక్సెస్ బ్యాంక్, కృష్ణపట్నం పోర్టు సెక్యూరిటీ, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్స్, ముత్తూట్ ఫైనాన్స్, మాస్టర్ మైండ్స్, వరుణ్ మోటార్స్ వంటి 10 కంపెనీలకు పైగా పాల్గొంటున్నాయి. మొత్తం 500కి పైగా ఉద్యోగ ఖాళీలు అందుబాటులో ఉన్నాయి. జీతాలు రూ.11,000 నుండి రూ.22వేల వరకు ఉండగా కొన్ని కంపెనీలు ప్రోత్సాహకాలు, ఇతర భత్యాలు కూడా అందిస్తున్నాయి. మరిన్ని వివరాలకు 8897964505, 9963005209, ఏపీఎస్ఎస్‌డీసీ కమాండ్ కంట్రోల్ నెంబర్లు 9988853335, 8712655686, 8790118349, 8790117279 సంప్రదించాలన్నారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు తప్పక హాజరై తమ కెరీర్‌కు మంచి ఆరంభం కల్పించుకోవాలని ఏపీఎస్ఎస్‌డీసీ అధికారి జే.రవితేజ కోరారు.

## ఉభయ దేవాలయాల హుండీల లెక్కింపు ఆదాయం రూ.31,56,212లు



**త్రిపురాంతకం, ఫిబ్రవరి19, ప్రభాతావార్త**
త్రిపురాంతక క్షేత్రంలో వెలసిన శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి శ్రీమత్ బాలాత్రిపుర సుందరిదేవి అమ్మవారి ఉభయ దేవాలయాల హుండీల లెక్కింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ ఉభయ దేవాలయాలకు మూడు నెలల పది రోజులకు వచ్చిన హుండీ లెక్కింపులో రూ.31,56,212లు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారి డి అనిల్ కుమార్ తెలిపారు. శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి హుండీ ఆదాయము రూ.17,13,379లు, కాగా, శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ.14,24,302లు, దేవస్థానానికి అన్నదానం కొరకు రూ.18,531లు ఆదాయం ఇచ్చినట్లు అనిల్ కుమార్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వాణా అధికారి డి అనిల్ కుమార్ మార్కాపురం డివిజన్ పర్యవేక్షణ అధికారి ఆర్కే చైతన్య వీరితోపాటు ఆలయ ప్రధాన అర్చకులు ఎర్రగొండపాలెం భ్రమరాంబిక సేవా సమితి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు పోలీస్ శాఖవారు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వల్లూరమ్మ ఆలయంలో మాధవప్రసాత్ ప్రత్యేక పూజలు



**సీఎస్‌పురం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లాలోని ప్రసిద్ధ ఆలయం వల్లూరమ్మ ఆలయాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో నిర్వహించిన విశిష్ట పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. ఆలయ ఈఓ, సీఎఫ్ఓ పి.రమేష్ ఆదేశాల మేరకు అర్చకులు పాములపాటి మాధవ ప్రసాద్‌కు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వెలిగొండ ప్రాజెక్టు పురోగతిపై కలెక్టరేట్‌లో కీలక భేటీ




**మార్కాపురం, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**
మార్కాపురం కలెక్టరేట్‌లో గురువారం జిల్లాకలెక్టర్ పి రాజాబాబును, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులను వెలిగొండ ప్రాజెక్టు ఎస్ఈ అబుద్‌అలిన్, మార్కాపురం ఎంపీడీవో బాల చెన్నయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, పరిపాలనా అంశాలు,ప్రాజెక్టు పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు సమాచారం.అధికారులు ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిసింది.

## మాల్యవంతులపాడులో డ్రైనేజీ వివాదానికి చెక్

**- ఆర్‌డీఓ శివరామిరెడ్డి, తహసీల్దార్ చిరంజీవి సమన్వయంతో శాశ్వత పరిష్కారం**




**మార్కాపురం, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా మాల్యవంతులపాడులో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు అధికారుల చొరవతో పరిష్కారం లభించింది. గ్రామంలో సిమెంట్ రోడ్లు వేసిన తర్వాత ఇండ్ల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు రోడ్లపై నిలిచిపోవడంతో పాటు తిరిగి ఇళ్లలోకి చేరడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. సమస్య క్రమంగా వివాదంగా మారి పోలీస్ కేసుల దాకా వెళ్లింది. ఈనేపథ్యంలో మండలతహసీల్దార్ చిరంజీవి స్వయంగా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఆర్‌డీఓ శివరామిరెడ్డి, ఎంపీడీవో, పంచాయతీ అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. సిమెంట్ రోడ్డు పక్కన సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. సంబంధిత శాఖలతో చర్చించి అమలు చర్యలపై ఒప్పంద పత్రం రూపొందించారు.అధికారుల సమన్వయంతో తీసుకున్న ఈ నిర్ణయంతో గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితి శాంతించి, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## మార్కాపురంలో షర్మిలకు ఘన స్వాగతం

**- కాంగ్రెస్ నేతల ఉత్సాహం**



**మార్కాపురం, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**
వై ఎస్ షర్మిల మార్కాపురం పట్టణంలో బస చేయడానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావీద్ అన్వర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న పలు సమస్యలను షర్మిలకు కూలంకషంగా వివరించారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో ప్రజా సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రజా గొంతుకగా నిలిచి ప్రభుత్వానికి విన్నవించేందుకు సహకరించాలని కోరారు. షర్మిల చేపట్టిన యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించాలని నాయకులు అభిలషించారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ జావీద్ అన్వర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హాస్టళ్లపై సానుకూల అవగాహన పెంపొందించాలి

**- 10వ తరగతి ఫలితాల్లో 100% లక్ష్యం సాధించాలి**

**- జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారిణి నిర్మల జ్యోతి**




**మార్కాపురం, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాలో ఏబీసీడబ్ల్యూఓలు, హెచ్ డబ్ల్యూఓలతో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారిణి నిర్మల జ్యోతి భౌతిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టళ్ల పట్లప్రజల్లో సానుకూలఅవగాహన పెంపొందించేందు కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచి, ముఖ్యంగా 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి హాస్టల్‌లో చదువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, బలహీన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని పేర్కొన్నారు. అలాగే హాస్టళ్లలో మౌలిక వసతులు, పరిశుభ్రత, పోషకాహార నాణ్యత, విద్యార్థుల హాజరు వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులతో సమన్వయం పెంచి, విద్యార్థుల పురోగతిపై వారికి క్రమం తప్పకుండా సమాచారం అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా హాస్టళ్లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆమె స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లాలోని సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ కలెక్టర్ రాజబాబును కలిసిన కందుల రామిరెడ్డి



**మార్కాపురం, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**
స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నూతనంగా ఆధునికరించిన కార్యాలయంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ రాజబాబును మార్కాపురం టీడీపీ పోలింగ్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఛార్జ్ కందుల రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారి చాంబర్‌లో కలుసుకుని శాలువా,పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.జిల్లాలో పరిపాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు.

## అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్ సుజిత్ గౌడ్‌కు ఘన సత్కారం



**గిద్దలూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం మరియు గిద్దలూరు గౌడ సంఘం ఆధ్వర్యం లో గిద్దలూరు పట్టణంలోని స్థానిక సాయిబాబా దేవస్థానం నందు ఇల్లూరి సుజిత గౌడ్‌కు ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మింగి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కాపురం జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొమర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇల్లూరి సుజిత గౌడ్ ఎంతో కష్టపడి విజయం సాధించారన్నారు. మీరు తప్పకుండా భవిష్యత్తులో మన గౌడ సంఘీయుల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. నూతన మార్కాపురం జిల్లాలో డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా గ్రూప్1 పోస్ట్ సాధించిన మొట్టమొదటి గౌడ బిడ్డ ఇల్లూరి సుజిత గౌడ్‌ని అభినందించారు. ఆమె గ్రూప్ వన్ ఉద్యోగం సాధించడంలో ఎదురైన అనుభవాలను గౌడ సంఘీయులందరికీ తెలియజేయాలని సూచించారు. ఇల్లూరి సుజిత గౌడ్ మాట్లాడుతూ నా విజయంలో మా తల్లిదండ్రుల పాత్ర ప్రముఖ స్థానం అని అలాగే మా భర్త గారి సహకారం మరువలేనిదని తెలియజేశారు. ఎవరైనా ఏదైనా సాధించాలని అనుకున్నప్పుడు దాని మీదే దృష్టి ఉంచాలని, కష్టపడి ప్రయత్నం చేస్తే తప్పక విజయం సాధిస్తారని తెలియజేశారు. భవిష్యత్తులో గౌడ సంఘీయుల అభివృద్ధి కొరకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి కంచర్ల స్వామి గుండమయ్య, కంచర్ల రంగవరప్రసాద్ గౌడ్, మింగి ప్రసాద్ గౌడ్, కంచర్ల నాగరాజుగౌడ్, గజ్జ విటల్, గోరా బాల రంగయ్య గౌడ్, చిలకా శ్రీనివాసులు గౌడ్, చిలకా వెంకటసుబ్బయ్య గౌడ్, గజ్జ తిరుపతయ్య గౌడ్, ఇల్లూరి రమేష్ గౌడ్, గాడ్దుల రాజశేఖర్ గౌడ్ గజ్జ పాండు, కంచర్ల శ్రావణ్ గౌడ్, కంచర్ల శ్యాం ప్రసాద్ గౌడ్, లిıది డెవలప్మెంట్ ఆఫీసర్ కోటేశ్వరరావు, ఇల్లూరి రమేష్ గౌడ్, కంచర్ల మానస, గజ్జ దుర్గాదేవి,గజ్జ లక్ష్మీదేవి, ఇల్లూరి వెంకటేశ్వర్లు గౌడ్ మరియు వారి సతీమణి, అధిక సంఖ్యలో గౌడ సంఘీయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు




**సింగరాయకొండ,ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని సోమరాజుపల్లి గ్రామంఅప్పాపురం,పాత సింగరాయకొండ మల్లికార్జున నగర్, బాలిరెడ్డి నగర్, బింగినపల్లి, బైరాగి మాన్యం ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలు చేపట్టారు.బైరాగి మాన్యంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో సత్సంగ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ హిందూ సమాజ రక్షణకు చేసిన సేవలను స్మరించారు.సమాజంలో కులాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.భవాని మాత ఆశీస్సులతో వీర ఖడ్గం పట్టుకుని హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహోన్నత నాయకుడు శివాజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ ప్రకాశం జిల్లా బాలవికాస కేంద్రం ఉపాధ్యాయ సహ కన్వీనర్ చిలకపాటి సుధాకర్, మండల కన్వీనర్ చిమట సుధాకర్, మండల సహ కన్వీనర్లు ఇరుకుదిన్నెల కృష్ణస్వామి, అద్దంకి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న Dr. గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ దంపతులు



**దర్శి, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**
దర్శి పట్టణం, కురిచేడు రోడ్‌లో గల పి.టి.యస్. కన్వెన్సషన్ నందు శ్రీరామనేని చిరంజీవి శ్రీమతి అనసూయ గార్ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు చంద్రబాబు నాయుడు లక్ష్మీ తేజస్వినిలను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీలలిత్‌సాగర్ దంపతులు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి వై.రామారావు, ఏఎంసి చైర్మన్ దారంనాగవేణి సుబ్బారావు, దర్శి రామాలయం దేవస్థానం చైర్మన్ మునగా శ్రీను,లాయర్ రంగా,సోమేపల్లి శ్రీను,తెల్లయ్య, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## కందుకూరు వైద్యశాల స్థాయిని పెంచండి సార్

**- సీఎంకు ఎమ్మెల్యే ఇంటూరి విజ్ఞప్తి**



**కందుకూరు ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**
కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాల స్థాయిని 100పడకలనుంచి 300కు పెంచాలని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తిచేశారు.ఈ మేరకు గురువారం ఆయన సచివాలయంలో సీఎంను కలిసి ఇందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.2003లో ఆనాటి పరిస్థితులు దృష్ట్యా 100పడకలకు తమరు అనుమతించారని గుర్తుచేశారు.కాలానుగుణంగా నెలకొన్న అనేక మార్పుల దృష్ట్యా ప్రస్తుతం 300పడకలకు పెంచాల్సిన ఆవశ్యకతను సీఎం చంద్రబాబుకు వివరించినట్లు ఇంటూరి పేర్కొన్నారు.ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు నాగేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## కందుకూరులో పర్యటించిన డీఆర్‌డీఏ పీడీ

**- పొదుపు సంఘాల సర్వేలను పరిశీలించిన వైనం**



**కందుకూరు ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**
పొదుపు సంఘసభ్యుల జీవనోపాదుల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని డీఆర్‌డీఏ/వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.నారాయణరావు ఎన్యూమరేటర్స్ అయిన'ఈ నారీ'/వీవోఏలకు సూచించారు. గురువారం ఆయన తన అధికారపర్యటనలోబాగంగా కందుకూరు మండలంలోని కొండ ముదునుపాలెం,గుడ్లూరు గ్రామాలలో పర్యటించారు.సర్వేను పరిశీలించి తగు సలహాలు సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏపీఎం సురేష్ మాట్లాడుతూ కందుకూరు మండలంలో 971 గ్రూపులో 9710 సభ్యులుకు గానూ 99 మంది ఈ నారీలు సర్వేచేస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్కరికి 10 గ్రూపులలోని 100మంది సభ్యులకు వారు తీసుకున్న బ్యాంకులింకేజీ, స్త్రీనిధి,ఉన్నతి,సిఐఎఫ్ తదితర సంస్థల ద్వారా తీసుకున్న రుణం,యూనిట్,ఆదాయం,రికవరీ తదితర వివరాలనుఎస్ఎచ్‌జీ ఇన్‌కంసర్వే యాప్‌లో పొందుపరచాల్సిఉందని తెలిపారు.తద్వారా గ్రూపుసభ్యుల లావాదేవాలు పారదర్శకంగా ఉంటాయన్నారు. అదేవిధంగా గుడ్లూరులో పీడీ నారాయణరావు ఏపీఎంతోపాటు పలువురు మహిళలను సర్వే వివరాలు అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏపీఎం చిన్నబాబు మాట్లాడుతూ గుడ్లూరు మండలంలో 12870 మంది మహిళలకు 129మంది 'ఈ-నారీలు'ఈ సర్వేపనిలో నిమగ్నమైనట్లు తెలిపారు. బ్యాంక్‌లింకేజితోపాటు స్త్రీనిధి,ఉన్నతి సీఐఎఫ్ తదితర రుణాలన్నిటిలో 100శాతం రికవరీ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వివోఏలు,ఈ-నారీలు, గ్రూపుసభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఇంటిపన్ను రూ.65 కోట్లు

**- ప్రతి గ్రామం చెత్తరహిత గ్రామంగా మారాలి**

**- ఈ నెల 27నుంచి రంగంలోకి 983 స్వచ్ఛరథాలు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు**



**కందుకూరు ఫిబ్రవరి 19,ప్రభాతవార్త**
రాష్ట్రంలో ఇంటిపన్ను బకాయి రూ.65కోట్లు ఉందని ప్రకాశం జిల్లా బీసీ కార్పోరేషన్ ఎక్జిక్యూటివ్ డైరక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు.ఇప్పటికే రూ30కోట్లు జమ అయిందన్నారు. ఈ ఏడాది మార్చి 31నాటికి పూర్తిగా వసూలు చేయాల్సిఉందన్నారు.ఇందులో బాగంగా మాచవరంలో రూ.8.9లక్షలుకు గానూ కేవలం రూ.30వేలు మాత్రమే జమైందన్నారు.అదేవిదంగా ప్రతి గ్రామాన్ని చెత్తరహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమన్నారు.ఇందుకు సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.గురువారం ఆయన తన అధికార పర్యటనలో బాగంగా స్థానిక ఎంపీడీవో రత్నజ్యోతితోపాటు పలువురు అధికారులతో కలసి కందుకూరు మండలంలోని మాచవరం,ఓగూరు గ్రామాల్లో పర్యటించారు.మాచవరం ఎస్టీకాలనీలో ఆయన మాట్లాడుతూ తడిపొడి చెత్తతోపాటు రకరకాల వ్యర్థపదార్థాలను ప్రజలకు అవసరమైన వస్తువులును ఇవ్వడం ద్వారా సేకరించనున్నట్లు తెలిపారు. వీటిద్వారా వర్మీకంపోస్టుతోపాటు సేంద్రీయ ఎరువులు తయారు చేసి తిరిగి ప్రజలకు అందించడం ద్వారా సంపద సృష్టించనున్నట్లు తెలిపారు.ఈ ఆదాయాన్ని గ్రామాల భివృద్ధికి వినియోగంచనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 983స్వచ్ఛ రథాలు అమలులోకి రానున్నట్లు తెలిపారు.కందుకూరులో ఈ నెల 27న స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్వచ్ఛరథం కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తద్వారా గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న సంపదకేంద్రాలు వినియోగంలోకి రానున్నట్లు ఆయన వివరించారు.

**50 శాతంతో రాయితీతో పడవలు :**
కాలనీవాసుల జీవన స్థితిగతులను స్థానిక టీడీపీ నేతలు సూరం చిరంజీవిరెడ్డితోపాటు పలువురు కాలనీవాసులు డీపీవోకి వివరించారు.తమ జీవనోపాధికి సహకరించాలని కోరారు.తమ వృత్తిలో బాగమైన సముద్రంలో చేపలు పట్టుటకు అవసరమైన పడవలకు రుణసౌకర్యం కల్పించాల్సిందిగా పలువురు కాలనీవాసులు ఆయనకు విజ్ఞప్తిచేశారు.ఇందుకు స్పందించిన డీపీవో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అవసరం ఆసక్తి,అర్హతగల వారికి 50శాతం రాయితీతో సదరు పడవలను సమకూరుస్తామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.ఓబులేషు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్,కాలనీ నాయకులు లక్ష్మినారాయణతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నవమ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి



**గిద్దలూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణం లోనీ నాయిబ్రాహ్మణకాలనీ నందు శ్రీ గణపతి త్యాగరాజ సమేత అభయ రామస్వామి దేవాలయం నందు నవమ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతి, ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించారు. ఆలయ వార్షికోత్సవాలు మన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడే ఆధ్యాత్మిక పండుగలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు, భక్తులు, నాయిబ్రాహ్మణ పెద్దలు, కమిటీ సభ్యులు, యువకులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

